# భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి
# భజన పాటలు

## ప్రాప్తి స్థానము
శ్రీ స్వామి కృప పబ్లికేషన్స్
గొలగమూడి
నెల్లూరు జిల్లా - 524 321.



## పరిచయము

శ్రీ వెంకయ్య స్వామి వారు మన మధ్య ఉన్నప్పుడు భక్తులు నిత్యము భజనలో పాడుకొనే పాటలివి. ఎన్నడూ ఏమీ కోరని శ్రీ స్వామి వారు రాత్రి 8 గం||లయితే "ఇంకా భజనోళ్ళు రాలేదాయ్యా" అని అడిగేవారు. గనుక వారు భజన కెంత ప్రాధాన్యత నిచ్చే వారో తెలుస్తుంది. ఆ మహనీయుని సంకల్పముతో కూర్చబడిన ఈ పాటలు అందరూ పాడి తరించాలని ఆశ.

## ప్రార్ధన

ఓం గురుబ్రహ్మా గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర:
గురు సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమ:

## ఆది తాళం (బీంప్లాస్)

1. పరిపూర్ణ గురుదేవా మమ్ము కాపాడ రావేమయా ||పరి||
2. ఏనాటికైనా నీ సేవ నొసగి దరిచేర్చే భారంబు నీదేనయా ||పరి||
3. బాదలు తీర్చే దేవుడ నీవని నమ్మితినయ్యా
   నరహరిరూపా ||పరి||
4. మాయా మానుష వినుతా నీదు మహిమ
   తెలియ తరమా ||పరి||

5. ఇలలోన నిన్ను కనలేరు దేవా కరుణింపరావేమయా ||పరి||

6. ఇలవేల్పు నీవని వేడుచూ పలుమారు
కొనియాడుచున్నామయా ||పరి||

7. సద్గురు వెంకయ్యస్వామివి నీవని దరిచేరి
వేడేమయా నీదాపున జేర్చుమయా ||పరి||

8. దరణిలో గొలగమూడి పురమున
వెలసిన దైవస్వరూప దయగనరావా ||పరి||

§ § §

## రారా కొగిలి జేర అనువర్ణం

1. రావా వెంకయ్య స్వామి రావా దేవా
నిరతంబు నిను మేము నమ్మేమయా

2. గురుదేవ మము బ్రోవ రావేమయా
సతతంబు నీ సేవ చేసేమయా || రావా ||

3. కలిదోషముల నీవు కాల్చేవయా
నిరతంబు అగ్నిలో నిమిడేవయా || రావా ||



4. ఆపదలను బాపేటి అవదూతవయ్యా
సరిరారు నీ సాటి సద్గురువర్యా || రావా ||

5. గొలగమూడి యను గ్రామమందున
నీవు పూర్ణాశ్రమంబున ప్రబలిన దేవా || రావా ||

6. కరుణించి మమ్ముల కాపాడరావా
కాపాడి రక్షించి కడతేర్చు స్వామీ || రావా ||

హరేదేవ హరేదేవ దేవదేవ హరేహరే
హరేదేవ హరేదేవ గురుదేవ హరేహరే
హరేస్వామి హరేస్వామి స్వామిస్వామి హరేహరే
హరేస్వామి హరేస్వామి వెంకయ్యస్వామి హరేహరే

☼ ☼ ☼

## సాపుతాళం

1. గొలగమూడి పురము జేరండి! పూర్ణాశ్రమంబున
సద్గురు దేవుని నమ్మికొలవండి

2. నమ్మినవారినెల్ల కరుణతో కాపాడి గురుడు
దరినిజేర్చి బాధతీర్చి తాపములను బాపు హరుడు || గొల ||

3. వెన్ననలని కానివారండి! వెంకయ్యస్వామి అచలరూపుడనుచు
రారండి! వెన్నశక్యమేనకారి లీలలు కనుగొనగ భువిలో
సన్నుతాంగుని చెంతచేరి సర్వ సౌఖ్యమందరండి! || గొల ||

4. ఎన్నటికి మరువకోకండి! యేనాటికైన దరిని జేర్చె గురుని
వేడండి! ఉత్తమాట కానేకాదు వూరకనె దొరకబోదు!
నిండుభక్తి తోడ మీరు నిజము తెలిసి అందుకోండి. || గొల ||

5. అందరిని ఆదరించెడు ఆర్యులువారి చెంతచేరి సేవ
చేయండి! చింతతీర్చె గురుడు మనచెంత నవుండగ వేరే
చింతలేల భువిలో గురుని చెంత చేరి తరించండి. || గొల ||

✦ ✦ ✦

## ఎరువాకాసాగారో అను వర్ణం

1. గొలగమూడి కెళ్ళాలోరన్నో చిన్నన్న మన
వెంకయ్యస్వామిని చేరాలో రన్నో పెద్దన్న

2. కోరిన కోర్కెలు తీర్చెవాడట ఆపదలెన్నో బాపే వాడట
అంతట నిండిన అవదూతేంద్రుని అరాధించిన
జన్మతరించును || గొల ||

3. ఉదయము లేచి స్నానము జేసి ఫలపుష్పాదులు
చేతనుంచుకొని భక్తిభావముతో పైనంబై
అలరగ సద్గురు సన్నిధి చేరి || గొల ||



4. గురుధ్యానమును నుచ్చరించుచు గురు మంత్రంబును
మరువక మధిలో గురువే బ్రహ్మము గురువే విష్ణువు
గురుసాక్షాత్ పరబ్రహ్మమని || గొల ||

5. ఆశ్రమానికి ఉత్తరదిక్కున కోనేరొకటి అలరారుచున్నదట
ప్రక్కనవున్న ఆంజనేయ గుడి పవిత్రమైన పుణ్యస్థలమట
|| గొల ||

6. గొలగమూడి వరపురము నందున పూర్ణాశ్రమమున
వెలసిన శ్రీ గురు వెంకయ్యస్వామిని వేడిన వారికి
ఆపదలేయిక దాపుకు జేరవు || గొల ||

♫ ♫ ♫

## రావోయి చందమామ అను వర్ణం

1. రావయ్య సాయిదేవా నినువేడుకొందు సాయినాదా
సకల స్వరూపివి సాయీ సర్వధర్మమయ సాయీ
కోరి వేడితిమి సాయీ కరుణజూడుమయ సాయీ || రావ ||

2. ఆపదదీర్చే సాయీ ఆదరించు మము సాయీ
అనవరతము నిను సాయీ ఆరాధింతుము సాయీ || రావ ||

3. అన్నదాతవు సాయీ హృదయనేతవు సాయీ
ఆపద్బాంధవ సాయీ అనాధ రక్షక సాయీ || రావ ||

4. భక్తి భావముతో సామీ బాబా అంటిమి సామీ
భజన చేసెదము సాయీ బ్రోవగరావా సాయీ || రావ ||

5. సద్గురు ధేవసాయీ సర్వ రక్షకా సాయీ
శిరిడీ వాసా సాయీ శరణంటిమయా ఓ సాయీ || రావ ||

## తత్వము (ఆది తాళము)

1. శ్రీ గురువర మీపధంబుల సేవ జేయుచు నెన్నుధిన్
ప్రాకటంబు గవచ్చినారము భక్తవత్సల శాస్విత

2. శరణు నిష్క్రియ శరణు అధ్వయ శరణు సుజనుల పెన్నిధీ
శరణు యోగకులాబ్ధిశ్రితకర శరణు సదురు శేఖరా ||శ్రీ గురు||

3. భరితముగ సహస్రరేకుల పద్మకర్ణిక మద్యను
స్థిరముగా భహుకోటిదినకర ధీప్తులను శోభిల్లెడి ||శ్రీ గురు||

4. గురుతు అంతర్ లక్షమనియడి గోపదంభున వెలుగురు సిరులు
మీటుచు ఆత్మ పీఠము చెలగి మెలగే స్వామికీ ||శ్రీ గురు||

5. తెలియ తుంబుర నారదాదులు ధివ్యవీణలు మీటగా
మెలుకవతో గంధర్వజనములు మెరసి గానము చేయగా
||శ్రీ గురు||



6. అలరతంక మృదంగ వాద్యము హజుడు హరిహరులేయగా
పరమపావని ప్రకృతి దేవి ముదముతో కొనియాడగా
||శ్రీ గురు||

7. పరమభక్తులు చుట్టుకొల్వగ ప్రణవధ్వ నిధి వినిండగా
గరిమతో కైవల్య జనులు కమ్ముకొని వీక్షింపగా! ||శ్రీ గురు||

8. మొనసిశ్రుతి బృందములు నిరుగడ మ్రొక్కి నుతులను జేయగా
నొనరను పనిషదర్థ నికరంబోలతో కీర్తింపగా ||శ్రీ గురు||

9. అనయమును వరముక్తిలలనలు అమర పూజలు చేయగా
కనుకొనగ గొలగమూడి యందున ఘననిరంజన యోగికి
||శ్రీ గురు||

## ఆది తాళం (మోహన)

1. స్వామిని వేడండి సద్గురు దేవుని తలచండి
ధీరస్వరూపుడు వెంకయ్యస్వామిని జేరగరారండి

2. అన్యము లేదండి మనకిక ఆర్యులనమ్మండి
అనంతరూపుని నమ్మిన మనకిక ఆపదలేదండి || స్వామి ||

3. జై జై యనరండి సద్గురు ఆజ్ఞను పొందండి జయము
నిచ్చయము జాగేలను మీ జన్మతరించును నమ్మండి|| స్వామి ||

4. భక్తులపాలిట భగవంతుడై అలరుచున్నాడండి భక్తితోను
యా పరమ స్వరూపుని కొని యాడెదమండి || స్వామి ||

5. ధరణిలో గొలగమూడండి ధర్మము తప్పని వూరండి!
అట్టి పురంబున సద్గురు దేవుడు సజీవమేనండి || స్వామి ||

## అలుగకురా పిలవకురా అను వర్ణం

1. బ్రోవుమయా గురుదేవా నీ దాసుల బ్రోవుము
ఓ దేవా పిలచిన పలుకుము గురుదేవా

2. అవదూత రూప ఆదరించరావా .....
పావన చరితా పరమాత్మ నిలయా కావాగరావా కరుణాంత
రంగ వేగమె మమ్మేలుకో నిరతంబు గురుదేవా || బ్రోవు ||

3. హరిహర రూప అఖిలాదారా ......
ఆపదబాపే హరినీవని మధిదాపున జేరితి దయగనరావా
శ్రీ హరి నిను నమ్మితి మము బ్రోవగరావా || బ్రోవు ||

4. పావనచరితా పాలింపరావా ......
అనవరతము నిను ఆరాదింతుము బావములోనే మరువక
తలచుచు వేడుచు కొనియాడుచింటి కావగరావా || బ్రోవు ||



5. గొలగమూడి వాసా కోరితిమి యాశా ......
పూర్ణాశ్రమంబున వెలసిన స్వామీ బ్రోవగరావా
భక్తులనెల్ల దాసుని గోపాలుని దయజూడుమా దేవా || బ్రోవు ||

## సాపుతాళం (కళ్యాణి)

1. గురుదేవా గురుదేవా గురుదివ్యదేవా గురు
శ్రీ సద్గురు వెంకయ్యస్వామివి దేవా

2. దేవాది దేవుడవని వేడుకొంటిమి మా బావమందు
నీ స్వరూప మెరుగగంటిమి || గురు ||

3. మంగళకర శుభనామ మాధవలోలా
శృంగార రసభరణా సుస్థిరవాసా || గురు ||

4. పాలబాగమందు నిలచి వొలలాడుచు
నిజ భక్తులైనవారికెల్ల కనుపించుచు || గురు ||

5. తల్లి తండ్రి దైవమని దాపుజేరితి పరితాపమెల్ల
తీర్చెడి గురుదేవుడ నీవే || గురు ||

6. దినదిన మంగళచరణా కరుణా భరణా
నీదులీల వింతలగుచు తేజరిల్లును || గురు ||

జై గురుదేవ జై జై వెంకయ్య స్వామి జై జై
జై అగ్ని హోత్ర జై అవదూత జై జై
జై జ్ఞాననేత్ర జై జై పరమాత్మ జై జై
గొలగమూడివాస జై పూర్ణ రూప నీకు జై జై

## ఆది తాళం (శ్యామ)

1. శ్రీ గురుదేవులు వెంకయ్య స్వామిని చింతనజేయుడి జనులారా
గోరదురిత సంసార భవాంబుధితీరము జేర్చును ప్రజలారా

2. దండమిడుచు దరిజేరిన భక్తుల అండబాయడు
జనులారా అండపిండ బ్రహ్మాండ బాండములు
నిండిన గురుడే నరులారా! || శ్రీ గురు ||

3. కరుణా సాగరుడా మహనీయుని కాంతి
పుంజములు ప్రజలారా దారుణిలో యీదశ
దిశలన్నియు దద్దరిల్లినవి నరులారా! || శ్రీ గురు ||

4. ఆ మహనీయుని అమృతవాక్కులు ఆలకించుడీ
ప్రజలారా హేమమైనగద లోహము
పరుసవేది సోకిన జనులారా! || శ్రీ గురు ||

5. వేదంబులు మరి తర్కశాస్త్రము లనేకము
చేసి నరులారా ఒక్క మాటలో వేదాంతంబును
చక్కగ తెలుపును ప్రజలారా! || శ్రీ గురు ||

6. ఆత్మనెరుగుటె ఆచారంబని సూచెన జేసెను
జనులారా ఆత్మనెరుంగని ఆచారములవి
పనులని తెలుపెను ప్రజలారా! || శ్రీ గురు ||



7. ఆకాశమువలె అంతట నిండిన ఆత్మమనేనని
పలికెనయా దేహముండదు సోహము
దీనికి మోహముడు గుమని చెప్పెనయా || శ్రీ గురు ||

8. నన్నెరిగించు జగతిలో నాలుగు జాబులున్నయని
తెలిపెనయా జవాబు దొరికిన షరాబులెపుడు
కరాబుకారని చెప్పెనయా || శ్రీ గురు ||

9. ఆశపాశములు త్రుంచిన ధీరుడు అవధూతేంద్రుడు
ప్రజలారా దోసిలొగ్గి తనువేడిన
భక్తుల బ్రోచే ఘనుడే జనులారా || శ్రీ గురు ||

10. విరివిగాను యీ ధరలో వీరయ్య శరణు జేసె
గురుమూర్తికయా తరుగులేక పరలోకాజ్ఞానమును
కరవులేక దయజేసెనయా || శ్రీ గురు ||

11. గొలగమూడి గ్రామంబున వెలసిన ఘనుడు
మహాముని జనులారా తొలగకుండ మదిదలచిన
వారికి ఘోర కర్మములు తొలుగునయా || శ్రీ గురు ||

## బృందావనమది అను వర్ణం

1. గొలగమూడిలో వెలసిన సద్గురు వెంకయ్య స్వామి
రావయ్యా వేడుచునుంటిమి పాడుచునుంటిమి
వేట్కతో దయగన రావయ్యా

2. చెప్పలేనియా సంతోషములో సేవలు జేయుచు
నుంటిమయా కరుణామయ మము కానక
వుండిన కనికరించు వారెవరయ్యా || గొల ||

3. అష్టమదంబులు అరిషడ్వర్గములంటకుండ మముజూడుమయా
మాకంటకుండ దయజూడుమయా దుష్టగుణంబులు దూరము
జేసి దారి మాకు జూపింపుమయా || గొల ||

4. నీదాసులము వేదవేద్య నీపాదములందే నిలుపుమయా
నాదాతీతా బాధలుతీర్చి బోదనొసంగి బ్రోవుమయా! || గొల ||

5. వుల్లాసముగా ఎల్లరమును మధి ఆనందముగా పాడుచునూ
వుల్లము జల్లున పొంగుచు నిను మధి ఆరాధించు వేడితిమి
|| గొల ||

6. దాసదాసులకు దాసుడు గోపాలుదాసుని మధిలో నిలుపుమయా
దేసి˘ వర్యా ఆశతో వేడితి ఆనందంబును గూర్చుమయా!
|| గొల ||

## సాపు తాళం (కమాస్)

1. శ్రీ గురుదేవుల తలచండి శీఘ్రమె సేవకురారండి
అవదూతేంద్రుడు గురుడండి అనుగ్రహించును మనలండి

2. సమయుమిదే ఓ ప్రజలారా సద్గురుభజనలు చేయండి
ఆదిమూర్తి శ్రీ గురుడండి అవతారంభని నమ్మండి || శ్రీ గు ||



3. యందు జూసిన కలడండి వెతకిసూసితె సుమ్మండి
ప్రయత్నమందే వుండండి ఫలింప జేయును గురుడండి
|| శ్రీ గు ||

4. మనసు గురున్పై నిలపండి మర్మము తెలుపును మనకండి
గురుపాదములే శరణండి అన్యము మనకిక లేదండి!
|| శ్రీ గు ||

5. నమ్మినవారికి నోల్గమ్మండి గురుదేవున మధిలో తలచండి
మన్ననతో మనలందరి బ్రోచెడి మహనీయుని దరిచేరండి
|| శ్రీ గు ||

6. గొలగమూడి వరపురమందు పూర్ణాశ్రమ క్షేత్రమునందు
కోరిన భక్తులకోర్కెలను కొల్లగతీర్చును మనగురుడు
|| శ్రీ గు ||

## ఆది తాళం (అఠాణి)

1. గురుని జేరవస్త రేమన్నా ఓ జ్ఞానులారా
గురుని చేరవస్త రేమన్నా ......

2. గురుని చేరావస్తై మీకు గురుతర వైకుంఠపదవి
అన్నలారా గురుని చేరి ఆత్మసుకము అందరాండి! || గురు ||

3. బాల్యమందే భగవద్భక్తి సాల కలిగిన దీరుడయ్యు
పావనారూపునివేడ భయము తొలిగి జయమేకలుగు || గురు ||

4. అనవరతము అగ్ని హోత్రము మానక భహుధీక్షబూని
అన్నాహారములను మరసివున్న గురుని యెన్నతరమే|| గురు ||

5. ప్రజల బ్రోవ భారతావనిలో ప్రజ్ఞాశాలి వీరేనయ్య అఘములను
బాపేటిగురుని ఆశ్రయించిన ముక్తికలుగు || గురు ||

## శ్రీ మాతాజీ తొలిశమ్మ గారి కీర్తన
## ఆది తాళం (శివరంజని)

1. స్వామి శేవకురాలు తొలిశమ్మ ఎందుదాగెముచూడుడీ
నొక్కినిర్మలమైన జ్యోతిలో తన్మయంబై వున్నదీ

2. అమ్మ అమ్మని స్వామి ఎప్పుడు ఎంతగొప్పగ పిలుచునూ
ఆమె భాగ్యము చెప్పతరమా ఎంతని కొనియాడుదూ ||స్వామి||

3. ముప్పయిఏండ్లుగ స్వామి సేవలో కలిసిమెలసి వుండెను
భక్తులందరి నెంతదయతో ఆదరించె తల్లిగా ||స్వామి||

4. గొలగమూడి పురమునందున ఆశ్రమము నిర్మించెనూ
ఆశ్రమంబున సద్గురు దేవుడు యజ్ఞమారంభించెను|| స్వామి ||

5. వేలకొలదిగ ప్రజలు వచ్చి స్వామిని దర్శించెనయా
వచ్చిపోవుచున్నవారిని అమ్మ ఆదరించెనూ || స్వామి ||



6. పరమపావని భక్తురాలు సర్వమును విడనాడియూ గురుడె
హరుడని నమ్మి మదిలో నిర్మలముగా నుండెను || స్వామి ||

7. స్వామి పరమపదంబు చెందిన ఆరునెలలకు నేనునూ
చెల్లుదును అనిచెప్పి అమె చేరె పరమ పదంబుకు || స్వామి ||

8. ఇన్ని సుగుణములున్న తల్లిని ఎన్నడిక కనబోదుమో
వన్నెకెక్కిన గొలగమూడిలో అమ్మ నిర్యాణమాయెనూ ||స్వామి||